# మన దేవుడు సృజించువాడు

శక్తిని, ప్రత్యేకించి అపరిమితమైన శకిన్తి ఏదో విధంగా వ్యక్తపరచుటను, మనం ఆలోచించకుండా ఉండలేం. శక్తి తన చర్యలను కనుపరుస్తుందని మనం గుర్తిస్తాం. ఉపయోగింపడిన శక్తి వ్యక్తపరచబడిన శక్తియై ఉంటుంది. నరమాత్రులు శక్తిలో పరిమితులైనా, అంతర్గతమైన శక్తిని స్వాధీనపరచుకొని పలువిధాలుగా ఉపయోగించు కొంటున్నారు. మెరుపులలో ఉన్న శక్తిని యిండ్లను పట్టణాలను వెలిగించుకొనడానికి ఉపయోగిస్తున్నారు. అణువులో ఉన్న శక్తిని అనేక శక్తి సాధనాలుగా ఉపయోగించు కొంటున్నారు. పెట్రోలియం యొక్క శక్తిని కంబస్టీచన్ ఇంజనుల్లో ఉపయోగిస్తూ ప్రయాణ రూపాన్నే పూర్తిగా మార్చివేశారు. ఈ ఉదాహరణలు మన మనస్సులో నాటుకొంటాయి. లోకంలో శక్తియొక్క ఈ ఉపయోగాలచే మనమందరం ప్రభావితం చేయబడ్డాం.

శక్తియొక్క ఈ ప్రయోజనాలు ముందుగా ఉన్న శక్తిని ఉపయోగించుకొనడం వలన కలిగినవే. మన లోకంలో యింతక మునుపే అంతర్గతంగా ఉన్న శక్తిని జనులు కనుగొని, సరిపరచుకొని, అదుపులో ఉంచుకొని ఉపయోగించుకొంటున్నారు. మన లోకము యొక్క మూలము, స్వభావములనే వాటిని యిది కొంతవరకు సూచిస్తుంది. క్రమబద్ధమైన పద్ధతిలో నమ్మశక్యముకానంత శక్తితో అది ధరింపజేయబడింది. భౌతిక లోకాన్ని రూపించే అణువులు శక్తిచేత గిరగిర తిరుగుతున్నాయి. ప్రత్యేకించిన మిశ్రమ వ్యూహంలో దానిని ఉపయోగించినట్టయితే, దాదాపు ఊహాతీతమైన శక్తివలన గొప్ప విపత్తు ఏర్పడుతుంది.

దేవునికి వీటంతటితో ఏమి సంబంధం? "దేవుని యొక్క అపరిమితత్వం" అనే మన తొలి భాగంలో, దేవుని సర్వత్రముండెడు, సర్వమెరిగిన, సర్వశక్తిని చర్చించాం. దేవుడు సర్వశక్తుడైనందున ఆయన కలుగజేయువాడై ఉన్నాడు. ఆయన సర్వమెరిగినవాడై, ఉన్నందున, ఆయన సృష్టి ఆయన "మనో దృష్టితో చూచినట్టే ఉంది." అది ఆయన చిత్త ప్రకారముంది. ఈ లోకమును సృష్టించుటయందు ఆయన తన్ను తాను వ్యక్తపరచు కున్నాడు. ఈలాగున సృష్టిలో కొంత దేవుని యొక్క స్వభావం మనం చూడగలుగు తున్నాం. ఇది లేఖనముల యొక్క వైఖరి: "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది. 1:1). ఇందువలననే, "యెహోవా; మా ప్రభువా ... భూమియందంతట నీ నామము ఎంత ప్రభావముగలది!" అని కీర్తన రచయిత ఆశ్చర్యపోయాడు (కీర్తన. 8:1; 9వ వచనం కూడా). ఈ భూమి కలుగజేయు దేవుని చేతిపని యొక్క గొప్ప ప్రదర్శన వస్తువైయుంది. ఎందువలన? సృష్టి తనయంతటికి అదే దేవుని సృష్టించే స్వభావానికీ శక్తికీ లోక సంబంధిగా వ్యక్తపరచడమైనది. మొదటి భాగంలో ఆయన సృష్టియొక్క వైశ్యాల్యతను క్లుప్తంగా మాట్లాడుకున్నాం. ఇక్కడ, భూమియొక్క స్థానము, దాని పాత్ర మరియు దేవుని లోకంలో మానవుడు అనే విషయాలను నొక్కి చెప్పుకుందాం.

## నేలనుండి నిర్మింపబడిన

"దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" అని మనం చెప్పబడ్డాం (ఆది. 2:7). మన "రూపం," మన భౌతికమైన అంగము, భూసంబంధమైనది. గనుక మనకు భూమికి ఎక్కువ ఉమ్మడితనం ఉంటుంది. భౌతికమైన స్థూలవస్తువులుగా, ఉమ్మడి మూలమునుండి ఉమ్మడి పదార్థాలతో చేయబడ్డాం. భౌతికమైన జీవులుగా, మనం భూమినుండి వస్తాం. తిరిగి దానికి చేరుకుంటాం (ఆది. 1:29; 2:9, 16; 3:17-19). గనుక, దేవుడు తన సృష్టి చేయు మేధాశక్తియందు, "భౌతికమైన ఆయన మానవ జీవిని, భూమియనే తన భౌతికమైన సృష్టితో జతచేశాడు అని చెప్పవచ్చు."[1] అందువలన, మనం జీవించడానికి భూమి పూర్వోత్తర సంబంధమయ్యింది.

భూమిమీద జీవితం కనీసం నాలుగు ప్రత్యేకమైన మార్గాల్లో హెచ్చింపబడింది. మొదటిది, నరుడు ఒంటరిగానుండడం మంచిదికాదని దేవునికి తెలుసు. ఆయన వానికి సాటియైన సహాయమును చేసి, స్త్రీ పురుషుల మధ్య సన్నిహితమైన బాంధవ్యాన్ని స్థిరపరచాడు. రెండవది, వారు సోమరులై ఉండడం మంచిది కాదని ఆయనకు తెలుసు. చేయడానికి ఆయన వారికి ఒక పనిని నియమించాడు. మూడవది, ఇతర ప్రాణులమీద వారికి అధికారమనుగ్రహించి, వారి జీవితాలను మెరుగుగలవిగా చేశాడు. నాల్గవది, బహు ముఖ్యమైనది, ఆయనతో సహవాసం చేసే అవకాశాన్ని ఆయన వారికి ప్రసాదించాడు.[2]

ఎంతటి ఆధిక్యత! ఎంతటి ఆనందం! ఎంతటి భావన! ఇది ఎలా సాధ్యమయ్యింది? అది అలా ఎందుకు జరిగింది? "మనతో దేవుని బాంధవ్యం" అనే మూడవ భాగంలో ఈ అంశం వివరంగా చర్చింపబడుతుంది. ఏదియెలాగున్నా, ఇప్పుడు మనలను సవాలు చేయడానికి కావలసిన దానికంటే ఎక్కువే ఉంది.

## ఆయన స్వరూపమందు నిర్మింపబడ్డాం

"దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను" అని చెప్పడంలో బైబిలు రికార్డు భద్రంగా చేయబడింది (ఆది. 1:27). దేవుడు "వాని నాసికారంధ్రములలో [*nishmath chayyim*]; జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ *nephesh* ఆయెను" (ఆది. 2:7బి). *Nephesh* అనే హెబ్రీ పదానికి పలురకములైన హెచ్చు తగ్గులతో కూడిన భావాలున్నాయి. దేవుడు నరుని నిర్మించడం యిక్కడ సందర్భమైయుండగా, "సంపూర్ణమైన వ్యక్తియైయున్నాడు" అనేది అర్థమైయుండవచ్చు.[3]

కనుక, మనం కేవలం భూసంబంధులం కాదని మనం కనుగొనగలం. మనము "పరిపూర్ణమగు జీవులం." దేవుని స్వరూపమందు చేయబడిన వారం. దేవుని "సారము" (ఎస్సెన్స్) ఆత్మ గనుక మన దేవుని పోలిక తప్పక భౌతికమయ్యింది కాదు. దేవునితో మన పోలిక ఆత్మమీద ఆనుకొనియుంది, శరీరమందు కాదు. నరుని నాసికారంధ్రాలలో

దేవుడు జీవవాయువును ఊదగా (*nishmath chayyim*), దేవుని సొంత ఎసెన్స్ (సారము)తో అతడు కొంత పొందియున్నాడు – అది, ఆయన ఆత్మ.

సకల జంతువులు, పక్షులు, మొదలైనవి "జీవులు" అని పిలువబడ్డాయనుకో (ఆది. 1:30). వ్యత్యాసం వాటి సహజ గుణాల్లో ఉన్నట్టు చెప్పవచ్చు. "నరుని ఆత్మ యెహోవా పెట్టిన దీపము. అది అంతరంగములన్నియు శోధించును" అని బైబిలు అంటుంది (సామెతలు 20:27). మానవ జీవులు వెలిగింపబడడానికి, బట్టబయలు కాగలగడానికి, ప్రజ్ఞ లేక జ్ఞానము కలిగియుండ సమర్థులై యున్నారు. ఆదాము హవ్వలు వివేకముగాను, ఆలోచన పూరితంగాను, తమ్మును తాము, తమ పరిసరాలను, దేవుని ఎరుగ గలిగినవారై యున్నారు. భూసంబంధమైన మూల పదార్థాలతో నిర్మింపబడినా, దేవుని యొద్దనుండి వరముగా ప్రసాదింపబడిన ఆత్మవలన భౌతికమైన ఉనికికంటే ఎక్కువగా వారు హెచ్చింపబడ్డారు.[4] దేవునితో అర్థసహితమైన బాంధవ్యం దీనితో సాధ్యం చేయబడింది.

సృష్టికర్తకును, మానవ జీవులకును మధ్య ప్రీతితో ఏర్పడిన సంబంధం నిజంగా అనుదిన జీవిత బంధంగా మారిపోయింది. పురోభివృద్ధి చెందుతూ ఆనందదాయకంగా, నిరాటంకమైన స్నేహపూరితమైన సహవాసం కొరకు శ్రేష్ఠముగా సిద్ధపరచబడిన స్థలము ఏదెను తోట (ఆది. 2:7, 8). అంతములేని ఆనందానికి ఈ బాంధవ్యం అంతస్థమగు శక్తిగలదైయుంది. నిత్య సంతోషానికి "అంతస్థమగు శక్తి" అని మనం చెప్పుతున్నాం. ఎందుకంటె భయంకరమైనదేదో ఒకటి జరిగినట్టు సండే స్కూలుకు క్రమంగా వెళ్లే ప్రతి బిడ్డకు తెలుసు. ఆదాము హవ్వలు తోటలోనుండి తోలివేయబడ్డారు. మరణ శిక్ష వారిమీద మోపబడింది. దేవుని ప్రసన్నత యొక్క మహిమను వెంటనే యిక ఎన్నడు అనుభవించకుండ చేయబడ్డారు.

ఎందుకు? ఆ తోటలో "జీవవృక్షమును … మరియు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము" ఉన్నాయి (ఆది. 2:9బి). "మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తినుదినమున నిశ్చయముగా చచ్చెదవు" అని దేవుడు చెప్పాడు (ఆది. 2:17). దేవుడు ఆ చెట్టును ఆ తోటలో ఎందుకు పెట్టాడు? కేవలం "జీవ వృక్షమును" మాత్రమే స్త్రీ పురుషులకు ప్రసాదించి (ఆది. 2:9), వారితో ఉభయులకు సంతృప్తి కలిగించే సహవాస బాంధవ్యంలో కొనసాగించకూడదా?

ఈలాటి ప్రశ్నలు మనలను కలతపెట్టవచ్చు. ఏదియెలాగున్నా, శ్రద్ధతోకూడిన పరిశీలనలు మనకు సంతృప్తికరమైన జవాబులిస్తాయి. విశ్వంలోని మహా విశాలతను మనం అవలోకనం చేశాం. ఈ లోకపు అద్భుతాలను మనం గుర్తించాం. దీనితో పాటు "దేవుడు నరుని తన స్వరూపమందు" చేశాడని ఒకే ఒక జీవిని గూర్చి చెప్పబడింది ప్రధానమయ్యింది. దేవుడు నరులకు ప్రసాదించిన రమ్యమైన పూర్వోత్తర సంబంధం, వారు దేవుని పోలికగా ఉండడం, వారితో ప్రేమ పూర్వకమైన సహవాసం కలిగియుండ డానికి యిష్టపడడంలో వారి సృష్టి ఆయనకు ప్రత్యేకమైన భావాన్ని యిస్తుంది. సొంత వివేచన కలిగి, తమ సృష్టికర్తతో బాధ్యతతోకూడిన (లావాదేవీలు) ఉత్తర ప్రత్యుత్తరాల్లో పాలుపొందడానికి సామర్థ్యంగల జీవులు యిక్కడ ఉన్నారు! దేవునితో ఆటంకపరచబడని, నేరైన సహవాసాన్ని గూర్చి ఆలోచించు!

## తీర్మానించుకొనడానికి చేయబడ్డారు

శాశ్వతముగానుండే కట్టకడపటి బాంధవ్యానికి అవసరమయ్యే ఒకే ఒక విషయ ముంది. స్వతంత్రంగా కోరుకున్న కార్యంగా ఈ బాంధవ్యంలో, దైవ మానవులు ప్రవేశించాలి. అది స్వేచ్ఛాపూర్వకమైన నిర్ణయం లేక తీర్మానమై ఉండాలి. స్వేచ్ఛా చిత్తము సంపూర్ణంగా వ్యక్తపరచాలంటే, అంగీకరించడానికో లేక నిరాకరించడానికో అవకాశము, సామర్థ్యము, రెండూ ఉండాలి. ఆదాము హవ్వలకు దేవుడు ఆ సామర్థ్యం (గ్రహణ శక్తి లేక తెలివి) మరియు అవకాశము (ఆ వృక్షము) అనేవాటిని అనుగ్రహించాడు. ఆయన చిత్తానికి లోబడడానికో లేక మీరడానికో స్వేచ్ఛాపూర్వకమైన యిష్టాన్ని, ఆయన వారికి ప్రసాదించాడు. ఇచ్చి పుచ్చుకొనడమనే సంబంధం దేవునికి ఆయన మానవ సృష్టికి మధ్య ఉండాలంటే, మరొక విధానంలో కుదరకుండా పోయేదే.

ఆదాము హవ్వలు తప్పుగా కోరుకున్నప్పుడు, దేవుని సృష్టి పాపము, ఎడబాటు, శాపములు, వేదన, ముండ్లు, అసహ్యత, మరియు మరణం అనేవాటిచేత కొట్టబడింది. మహా ఉత్కృష్టంగా కలుగజేయబడిన దేవుని పని భంగమై పోయిందా? లేదు. దేవుని పని కొనసాగుతుంది. ఈ పతనాన్ని ప్రేరేపించిన (సాతానును) సర్పాన్ని ఆయన శపించాడు. విజయశీలి రాక ద్వారా పతనమైన మానవాళికి పునరుద్ధరణను వాగ్దానం చేశాడు:

> అందుకు దేవుడైన యెహోవా సర్పముతో “నీవు దీనిని చేసినందున పశువులన్నిటి లోను భూజంతువులన్నిటిలోను నీవు శపించ బడినదానవై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రదుకు దినములన్నియు మన్ను తిందువు. మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని” చెప్పెను (ఆది. 3:14, 15).

---

సూచనలు

[1] ఇది హెబ్రీ పద రూపంలో సూచింపబడింది. నరునికి, *adam* అని, నేల అనే పదానికి *damah* అని ఉంది. Cf. Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon, 1958), 9. [2]ఆదికాండం 1; 2లలోని సృష్టి వర్ణన మీద గ్రంథాలే వ్రాయబడ్డాయి. రెండు మూలాల సిద్ధాంతంతో చేర్చి, జాగ్రత్తతతో కూడిన విభజనకొరకు, John T. Willis, *Genesis*, The Living Word Commentary (Austin, Tex.: Sweet, 1979), 78-115. ఆదికాండం 1–3ను గూర్చి వ్రాయబడిన దాని ప్రకారం అది చెప్పబడినది హీనమైన కట్టుకథయని నమ్మే అవకాశముంది. ఇందుకు “రుజువుగా,” Akkadian *Enuma Elish*, అనేలాంటి యితర సృష్టి కథలను సూచించుతూ ఆదికాండం యొక్క వర్ణనకు విలువ తగ్గించే ధోరణిలు ఉన్నాయి (James B. Pritchard, ed. “Akkadian Myths and Epics,” in *Ancient Near Eastern Texts Relating to the Old Testament*, trans. E. A. Speiser, 2d ed. [Princeton, N. J.: Princeton University, 1955], 60-62). మొదట్లో, చిన్న బిడ్డలు వారి క్లాస్ రూమ్ చాక్‌బోర్డుల మీద దేవుడు ఆదాము హవ్వలను ఏదెను తోటలోనుండి తోలివేశాడన్న పటాలను తన ఖరీదైన కారులో వారినిపెట్టి పంపివేశాడని గీచేవారు. ఈ కాలం యొక్క సైంటిఫిక్ మైండ్ సెట్‌తో లేఖనాలను ఆలోచించడం ఈలాటి ఆలోచనలకు దోహదమౌతోంది. సత్యం సైంటిఫిక్‌గాను, లిటరల్‌గాను, ఆబ్జెక్టివ్‌గాను ఉండాలి; లేకుంటే అది సత్యం కాదనే భావం యిందుకు కారణమయ్యింది. పండితులందరు, దైనిక బైబిలు పాఠకులందరు –

తన్నుగూర్చి, విశ్వాన్నిగూర్చి, మనతో ఆయనకున్న సంబంధం అంతా సైంటిఫిక్, లిటరల్, ఆబ్జెక్టివ్ భాషలో చెప్పినట్లయితే, దానిలో బహు కొంచెమే మనం గ్రహించుకోగలమని గుర్తించుకోవాలి. గంభీరమైన సత్యాలు తరచుగా చిన్న పదాలతోనే చెప్పబడింది. లేనట్టయితే, సృష్టి మరియు మానవ తనం అనే ఆదికాండపు వర్ణన మానవ మనస్సుని తినివేసేదే. మన మనో వికాసానికిని, మన క్షేమానికిని ఆ వాస్తవాలను అంగీకరించుదాం, అప్పుడు, ముందుకు సాగుదాం. [3] హెచ్చయిన వివరణకు, Brown, Driver, and Briggs, *A Hebrew and English Lexicon,* చూడు 659–61. [4] (*mhsn*) నుండి *Hmhsn* ఊపిరి, ఆత్మ, ఆత్మయొక్క ఊపిరి, మనిషియొక్క ఊపిరి, ఆత్మయొక్క జీవం, *hur* అనే దానికంటె ఎక్కువ ప్రత్యేకించినది, *shon* అనేదానికంటె ఎక్కువ అక్షరార్థం, కాని రెండింటికి పర్యాయ పదంగా ఉండవచ్చు, ఆ రెండింటికి మధ్య నిలిచేదిగా, అయినా అది మనిషికి సంబంధించిందిగానే. ఇక్కడ దేవునికిని మానవునికిని కామన్‌గా ఉన్న ఒకానొక దానిని అది సూచిస్తుంది, దేవుని యొద్దనుండి వెళ్లి మానవునిలో ప్రవేశించే ఏదో యొకటి – 'దేవుని జీవవాయువు,' అంటే, స్వయం కదలికలో చురుకుగానున్న దేవుని ఆత్మ, మనుష్యునిలో అది ఆత్మసంబంధమైన సూత్రంగా, తన జీవముయొక్క ఆత్మగా, కాని ఏ తక్కువ లేకుండ ఆత్మ దాని అసలైన వ్యక్తిత్వంగా" (Lange, "Genesis," 204).